



# మబ్బులు తొలిగాయి

చివుకుల పురుషోత్తం

## పెద్ద కథ

"ఏమండీ! ఇంట్లో నాకు చచ్చే బోరుగా ఉందండీ!" అన్నది రాధ అప్పటికి వందోమారు.

"నన్నేం చెయ్యమంటావు రాధా ?!" విసుగ్గా అన్నాడు రాజశేఖరం.

"నాకు బొత్తిగా ఇంటో తోవడంలేదు!"

"నవలలు, వారపత్రికలుచదువు!"

"వారపత్రికలు అన్నీ రెండు రోజుల్లోనే చదవడం అయిపోతాయి! మిగతా అయిదు రోజులూ ఏంచేయను ?"

"నవలలు అద్దెకు తెచ్చుకొని చదువు !"

"మంచి నవలలు అద్దె కొట్లలో వెంట వెంటనే చిక్కడంలేదు !"

"పోనీ, మాట్నీలకు వెళ్ళు. నీలాంటి తోచీ తోచని గృహిణులకు, పదకొండున్నర గంటల మ్యాట్నీలు వేస్తున్నారు. ఆతరువాత, రెండున్నరగంటలకు,మ్యాట్నీలు ఉంటాయి."

"అన్నీ వెధవ సెక్సు సినిమాలు వస్తున్నాయి! ఒంటరిగా నేను సినిమాలకువెళ్ళను!"

"అదేంటి ? ఫస్ట్క్లాస్ గ్రాడ్యుయేట్ వి! చదువు సాములు లేని, అమాయకపు స్త్రీలాగా మాట్లాడుతావు ?!" ఆశ్చర్యంగా అన్నాడు రాజశేఖరం.

"అదంతేనండీ !"

రాజశేఖరం విసుగ్గా అన్నాడు "సరే! ఈ గొడవ రోజూ ఉండేదే! పద! అన్నం పెట్టు! ఆఫీస్‌కు టైం అయింది"

రాధ, రాజశేఖరం వంక చుర చుర చూసి, మూతి విరిచి, వంటింట్లోకి వెళ్ళింది. రాజశేఖరం, తల పట్టుకుని, వాలుకుర్చీలో కూర్చున్నాడు.

ఐదునిముషాల తరువాత, రాధ కేకవేయగా రాజశేఖరం వంటింట్లోకి నడిచి, పీటమీద కూర్చుని, పీట కెదురుగా వెండిపళ్ళెంలో వడ్డించబడిన, పొగలు గక్కుతున్న అన్నం వంక, నవనవ లాడుతూ, ఘుమ ఘుమలు వెదజల్లుతున్న వంకాయకూర వంకా చూసి, నోట్లో నీరు ఊరగా, భోజనానికి ఉపక్రమించాడు

"ఏమండీ !" గారాలుపోతూ, మళ్ళీ పిల్చింది రాధ.

"ఆఁ!" యథాలాపంగా అన్నాడు రాజశేఖరం, వంకాయ ముక్కలను అన్నంలో పొదిగి, ముద్దగా చేసి నోట్లో పెట్టుకుంటూ.

"అబ్బ ! తోచడం లేదంటూంటే !..."

"రాధా! ఇప్పుడు తొమ్మిది ముప్పావు గంటలు అయింది. నేను అన్నంతిని, ఆఫీసు కెళ్ళిపోగానే నీవూ అన్నంతిని, మ్యాట్నీకెళ్ళు. నటరాజ్‌లో మంచి పిక్చరుందట! అది ఆడవాళ్ళ సినిమా అట! చాలా బాగుంటుందట! ఆడవాళ్ళంతా ఎగబడి చూస్తున్నారు!"

"ఈ కల్లబొల్లి కబుర్లు నాకుచెప్పకండి! ఆడవాళ్ళ కాలేజీలలో చదివి, ఆడవాళ్ళను ఐస్ చేసి డబ్బులు గుంజుదామనుకుని సినిమాలు తీసేవారి సినిమాలు చూసీ, బోర్ ఎత్తి పోయింది. అసలు నేను వంటరిగా సినిమాకు వెళ్ళను!"

"అదేంటి రాధా ?! పెండ్లి గాక ముందు సినిమాలే చూళ్ళేదా !"

"బోలెడన్ని సినిమాలు చూశాను ! అయితే వంటరిగామాత్రంగాదు! మాఅమ్మతో సినిమాలకు వెళ్ళేదాన్ని! మా ఫ్రెండ్స్‌తో వెళ్ళేదాన్ని !"

రాజశేఖరం విసుక్కున్నాడు కొద్దిసేపు. "రాధా! వంకాయకూర ఫస్ట్‌గా ఉంది!" అన్నాడు, తెచ్చుకున్న ఉత్సాహంతో.

"మాట మార్చకండి ! నా వంకాయకూర బాగాలేదన్న వార్ని ఇంతవరకూ చూడలేదు ! మీరు అన్నం తిని పదింటికల్లా వెళ్ళిపోతారు. ఇక సాయంకాలం ఏడింటిదాకా, నేను ఈ ఇంట్లో ఒక్కర్తినే ఉండాలంటే, ఎంత బోర్‌గా ఉంటుందో, ఊహించగలరా ?!"

# మబ్బులు తొలిగాయి

విసుగ్గా ముడిపడిన రాజశేఖరం ముఖం, హఠాత్తుగా సంతోషంతో వెలిగిపోయింది.

"రాధా! ఒక అయిడియా! ఇక, నీకు బోర్ కలగడం అనేదే ఉండదు!"

"ఏంటండీ అది?" రాధ కూడా ఉత్సాహంతో అన్నది.

"నీ ఫ్యామిలీ ప్లానింగ్ సరంజామా అంతా ఈరోజే చెత్తకుండీలో పారెయ్యి! ఈ రోజు ఆఫీస్ నుండి పెందరాళే వస్తాను! ఇక నీకు తోచకపోవడం అంటూ ఉండదు!"

రాధ కొద్దిగా సిగ్గుపడ్డా, తేరుకుని చిరుకోపంతో అన్నది—

"ఆ పప్పులేం ఉడకవు! పెండ్లి అయిన అయిదేండ్లు తరువాత గాని, మనింట్లో పాపాయి రావడానికి వీల్లేదని, నిర్ణయించుకున్నాం గదా? మన పెండ్లి అయి మూడేండ్లు అయింది. ఇంక రెండేళ్లదాకా ఆ ప్రసక్తే లేదు!"

రాజశేఖరం నిరాశ చెందినా, అంత సులువుగా ఓడిపోదల్చుకోలేదు.

"పోనీ రాధా! కథలు రాసెయ్!"

"కథలా?!"

"కథలు కాకుంటే నవలలు రాసిపారెయ్!"

"నేను నవలలు రాయగలనంటారా?!"

"ఎందుకు రాయలేవు? ఇప్పుడు రాసేవారందరికంటే నీకేం తక్కువ? నీవు బి.యస్.సి. ఫస్ట్‌క్లాసులో పాసయ్యావు!"

రాధ ఆలోచనల్లో పడడం చూసి రాజశేఖరం గబ గబ అన్నం తింటున్నాడు.

రాధ తేరుకునే లోగానే భోజనం ముగించి, బయటపడాలని అతడి సంకల్పం. అయితే రాధ, ఆలోచనా ప్రవాహంలో కొట్టుకొని పోలేదు. వెంటనే తేరుకుని అన్నది—


"ప్చ్! నాకు రచయిత్రి నౌదామన్న ఇంక్లినేషన్ లేదు!"

"ఊఁ!...మరి సినిమాకెళ్ళు!"

"ఒంటరిగా సినిమాకెళ్ళనని ఎన్నిసార్లు చెప్పాలి మీకు?" చిరుకోపంగా అన్నది.

"రాధా! మరీ సిల్లీగా మాట్లాడకు! ఒంటరిగా వెళ్తే, నిన్నెవరూ ఎత్తుకెళ్ళరు. మరీ ఫోజులు కొట్టకు! నీవు ఆరోతరగతి చదివేరోజు నుండి, బి.యస్.సి అయ్యేదాకా, ఒంటరిగా సిటీబస్సులలో కాలేజికీ, స్కూలుకు తిరగలేదా?"

'అది వేరండీ! ఒంటరిగా సినిమాలకెళ్తే చాలా న్యూసెన్సులు ఉన్నాయి! మీ మగాళ్ళంత పుండాకోర్లు మరి లేరు. ఇంటి నుండి బయలుదేరింది మొదలు, సినిమా అయి ఇంటికి తిరిగొచ్చేదాకా, మగాళ్ళు చూపులతో చంపిపారేస్తారు. మరి కొంతమంది ఐతే, అసహ్యంగా హెచ్చరిస్తారు. మగవాడితో వచ్చిన ఆడదానికి, ఎక్కడలేని గౌరవం వలకపోస్తారు. అసలు ఇలాంటి ప్రవర్తన వల్ల, మీ మగాళ్ళంతా కుట్రలు పన్ని, మగతోడు లేని ఆడుదాన్ని ఏడ్పిస్తున్నారని నా అనుమానం!"




రాధ మాటలు రాజశేఖరానికి తన గతాన్ని గుర్తు చేశాయి తనకు పెండ్లి గాక ముందు, ఉద్యోగం వచ్చిన కొత్తలో, టిప్ టాప్‌గా తయారై సినిమాలకు - దాదాపు ప్రతిరోజూ వెళ్ళేవాడు సినిమా హాలంతా పరిశీలించి, ఒంటరిగా కూర్చున్న ఆడపిల్లకోసం గాలించేవాడు...ఒంటరి ఆడపిల్ల కనుపిస్తే, ఆమెకు కొద్ది దూరంలో కూర్చుని, ఆమెను గమనిస్తూ ఉండేవాడు ఆ పిల్లతో పరిచయం అయి...అది ప్రేమలోకి దిగి... వివాహంలోకి మారుతుందని కలలు కనేవాడు!

ప్చ్!...

ఆ తరువాత రాధతో పెండ్లి అయ్యాక, రాధతో అనేకమార్లు సినిమాకు వెళ్ళాడు. తను ఒంటరిగా వెళ్ళినప్పుడు, హాల్లోని ఆడవాళ్ళు కన్నెత్తి చూసేవారు గారు రాధతో వెళ్తే తమను చూడని స్త్రీ ఉండేది గాదు! ఏంటీ ఎనిగ్మా?! ... అనుకున్నాడు రాజశేఖరం:

"ఏంటి పలుకరు?"

".. .. ..."

"నా సమస్యకు ఏం పరిష్కారం చెబుతారు??'

"ఏం సమస్య?"

రాధకు ఛరున మండుకొచ్చింది. అయినా తమాయించుకుని అన్నది, "నాకు ఇంట్లో ఏమీ తోచడం లేదు!"

"రేడియో విను!"

"రేడియో చప్పుడు వింటూ ఉంటే, ఒళ్ళంతా పురుగులు పాకుతున్నట్లుంటున్నది!"

"పోనీ, గ్రాంఫోను పెట్టుకో!"

"అన్నీ పాత రికార్డులే"

"పోనీ, టేప్ రికార్డర్ పెట్టుకో! మొన్ననేగా, క్లాసికల్ మ్యూజిక్ కాసెట్లు తెప్పించావు!"

"క్లాసికల్ మ్యూజిక్ అంటే నాకు పరమ బోర్!"

"మరి అంత గొడవచేసి ఎందుకు తెప్పించినట్లు?!"

"మన ఎదురింటి పి. టి. ఓ. ఆఫీసర్ గారి భార్య, తమ ఇంట్లో క్లాసికల్‌మ్యూజిక్ కాసెట్లు ఉన్నాయని, తెగ హెచ్చులు పడిపోతుంటేను..."

ఇక రాజశేఖరం, రాధతో మాట్లాడక భోజనం ముగించుకుని, డ్రెస్ చేసుకుంటున్నాడు.

"ఇంతకీ నా సమస్యమీద మీకు సానుభూతి ఉండొద్దూ?!" అంటూ దెప్పి పొడిచింది రాధ.

రాజశేఖరం డ్రెస్ చేసుకుని, బజార్న పడబోతుంటే, రాధ చప్పున ద్వారబంధందగ్గర అడ్డంగా నిలబడి, "ఏంటి పలుకరు?" అని కోపంగా అడిగింది.

"రాధా! ఏంటీ గొడవ! ఆఫీస్ టైం అయింది!"

"అబ్బా! ఎంత త్వరగా ఇంటి నుండి పారిపోవాలనుకుంటున్నారు? మరి నేను ఏం చేయాలి సాయంకాలం దాకా?"

"నీ ఇష్టం!"

"అలా అంటే కాదు! నాకే సంగతి తేల్చి చెప్పి పోవాలి!"

"రాధా! విసిగించకు!" కోపం పాలు తక్కువగా, విసుగుపాలు ఎక్కువగా అర్థం చాడు రాజశేఖరం.

"మీరు విసుక్కోవడం బాగాలేదు. నా సమస్యను సానుభూతిగా అర్థం చేసుకోవడం లేదు."

"రాధా! ఓపని చెయ్! మీ పుట్టింటికి వెళ్ళిపో!"

రాధ దెబ్బతిన్న బెబ్బులిలాగా, రాజశేఖరం వంక చూసింది. కోపంతో దేహం అదురుతున్నది. బేలతనంతో కండ్లు వర్షించబోతున్నాయి. రాజశేఖరం రాధను తొలగదోసుకుని పోబోతుంటే రాధ అడ్డం తగిలి, రాజశేఖరాన్ని నిలదీసింది.

"ఎంతమాట అన్నారు? నన్నుపుట్టింటికి పొమ్మన్నారా?!"

> **బురద నుంచి ఎరువులు !**
>
> టోక్యో నగర ప్రభుత్వం వారు మురికి నీటి శుద్ధి కర్మాగారాలలో తయారయ్యే బురద నుండి ఎరువులను తయారు చేసి అమ్ముతున్నారు. ఈ ఎరువులకు మంచిగిరాకీ వున్నది. దీనితో పండించేకూరలు రుచిగావుంటున్నాయి. అంతేగాక, యీ రకం ఎరువులు చాలా చౌకగా లభిస్తున్నాయి. ప్రభుత్వం వారికి మురికి నీటిని వదిలించుకొనడంతో బాటు, ఎరువులు తయారు చేయడానికి కావలసిన ముడి పదార్థం కూడా లభించడం వలన రెండు ప్రయోజనాలు.

## మబ్బులు తొలిగాయి

"ఆఁ!" ఎటో చూస్తూ అన్నాడు రాజశేఖరం.

"నా ముఖంలోకి చూసి చెప్పండి!" గద్దించింది రాధ.

"ఆఁ! ఆఁ! పుట్టింటికే వెళ్ళు! కానీ ఒక్కటి తెలుసుకో! నీకు అక్కడ నిముషం తోచదు!"

"అంత గట్టిగా ఎలా చెప్పగలరు?"

"అదంతే!" అంటూ, విసురుగా రాజశేఖరం బజారున పడ్డాడు.

రాజశేఖరం ఆఫీసుకు వెళ్తూంటే, పని గట్టుకుని రాధ, అతడిని సాగనంపి బజారు మలుపు తిరిగేదాకా, చూస్తూ వుండేది. కానీ ఈ రోజు రాజశేఖరం ఇంటి వెలుపల అడుగు పెట్టిన మరుక్షణం, తలుపుదడాలున వేసి, పోయి బెడ్‌రూంలో, మంచంమీద వాలిపోయింది. రాధ అంతర్యం ఉ కోపంగా కుతకుతలాడి పోతున్నది.

అవును! తనను కొంపలో పడవేసి, ఆయనగారు హాయిగా వెళ్ళిపోతారు. అక్కడ అమ్మాయిలతో కాలక్షేపం తోడి ఉద్యోగులతో చర్చలు! నడుమ నడుమ కాఫీలు! తను ఇక్కడ ఆయనగారి కోసం పడిగాపులు! ఛీ! ఛీ! తనూ ఉద్యోగంలో చేరి ఉండవలసింది. ఇలా అనుకుంటుంటే, రాధ మనస్సు మూడు సంవత్సరాలు వెనక్కు వెళ్ళిపోయింది

మూడు సంవత్సరాల క్రితం... తను... బి. యస్. సి ఫస్ట్ క్లాసులో పాస్ అయింది. యస్ యస్. సి పాస్ అయినప్పుడు సరదాగా ఎంప్లాయ్‌మెంటు ఎక్సేంజిలో, రిజిష్టర్ చేయించింది. బి. ఎస్. సి రిజల్ట్సు పడన మరునాడే, తాలూకా ఆఫీసులో టెంపరరీగా ఉద్యోగం వచ్చింది. తను అమితోత్సాహంగా ఉద్యోగంలో చేరిపోతానంటే, నాన్నగారు, అమ్మగారూ అడ్డంకొట్టారు! 'తాలూకాఆఫీసులో గుమస్తా ఉద్యోగం నీవు చేయలేవమ్మా!' అని నాన్నగారు డిస్కరేజ్ చేశారు. మంచి సంబంధం చూస్తున్నామని అమ్మ అడ్డం కొట్టింది. ఇక... తనకు ... రాజశేఖరంను, పెండ్లి చేసుకోక తప్పలేదు

తను అనుక్షణం, స్నేహితులతో కాలక్షేపం చేస్తూ, కాలేజీకో, లైబ్రరీకో, సినిమాలకో వెళ్తూ ఇంటిపట్టున క్షణం ఉండేదిగాదు. అలాంటిది, ఈయన్ను చేసుకున్నది మొదలు ఇంట్లో పడి ఉండవలసి వస్తున్నది. అదేం? అంటే—సినిమాలకు పొమ్మంటారు, తోడు రారు. పాత స్నేహితురాళ్ళను ఎవర్ని కలుపుకుందామన్నా. ఎవ్వరు మ్యాట్నీలకు రారు !

ఇలా రాధ బాధను అనుభవిస్తూ, పడక గదిలో పడుకుని వుంటే, వాకిట్లో ఇంటావిడకూ, మరో స్త్రీకి జరిగే సంభాషణ, రాధ చెవిలోకి అప్రయత్నంగా వెళ్ళింది


"ఇల్లు అద్దెకు కావాలంటారా ?" ఇంటావిడ గొంతు.

"అవునండీ !" ఎవరో కొత్త స్త్రీ గొంతు.

"మీ వారు ఏం చేస్తుంటారు ?"

"నాకింకా పెండ్లి కాలేదండీ !"

వారి సంభాషణ కొద్దిసేపు ఆగింది.



మళ్ళీ ఆ క్రొత్త స్త్రీయే అన్నది, "మీ ఇంట్లో పెరటి వైపు ఉన్న భాగం ఖాళీగా ఉందని తెలిసిందండీ? ఎక్కడా సరియైన ఇల్లు దొరకక చాలా అవస్థ పడుతున్నాను"

"మీరేమైనా ఉద్యోగమా?"

"అవునండీ! సెక్రటేరియట్‌లో పని చేస్తున్నాను! నెల నెలా, మీ అద్దె టంచన్‌గా ఇస్తాను నాకు జీతమే గాదులెండి! పైన కూడా వస్తుంటుంది! కథల మీదా, నవలల మీదా!"

"ఏంటీ? మీరు రచయిత్రులా?!"

"అవునండీ!"

"మీ పేరు?"

"సుప్రభాదేవి!"

సంభాషణ ఇంతవరకూ రాగానే, రాధ గుండెలు ఝల్లుమన్నాయి. సుప్రభాదేవి, తన అభిమాన రచయిత్రి! అనుకుని, ఒక్క ఉదుటున మంచం మీద నుంచి దూకి, వాకిట్లోకి వెళ్ళింది ఇంటావిడ ఎదురుగా ఉన్న క్రొత్త స్త్రీని చూచిన తరువాత, రాధకు ఆనందంతో వళ్ళు తెలీలేదు

ఆ మాత్ర స్త్రీకి పాతిక సంవత్సరాల వయస్సు ఉండవచ్చు పచ్చటి రంగుతో దృఢమైన దేహంతో, ఖరీదైన చీరతో, బంగారు ఆభరణాలతో, చాలా అందంగా ఉంది నేరుగా రాధ,సుప్రభాదేవితో పరిచయం చేసుకుంది.

"రండి! రండి! సుప్రభాదేవిగారా?! ఎంత ఆశ్చర్యం! రండి! ఇంట్లోకి రండి!" అంటూ సంతోషంగా, మాటలు తడబడగా, రాధ సుప్రభాదేవిని, ఇంట్లోకి ఆహ్వానించింది ఇంటావిడకు రాధ చొరవ నచ్చలేదు సుప్రభాదేవి, రాధతోబాటు, రాధ పోర్షన్ లోకి, వెళ్తుంటే, ఇంటావిడ వాళ్ళను అనుసరించింది.

సుప్రభాదేవి, ఇంటావిడా రాధ వేసిన కుర్చీలపైన కూర్చున్నారు

"ఉండండి! కాఫీ పెట్టుకుని వస్తాను!" అని రాధ వెళ్ళబోతుంటే సుప్రభాదేవి వారించి, అన్నది—

"క్షమించండి! ఇప్పుడే అన్నం తిని వచ్చాను! కాఫీ వగైరాలు వద్దు!"

"ఏం ఫర్లేదు లెండి! కాఫీ కాకుంటే కూల్‌డ్రింక్ తాగండి" అంటూ, రాధ ఆ ఇంట్లోనే ఉన్న ఫ్రిజ్ తెరిచి, కూల్ డ్రింకును తీసి రెండు గ్లాసులలో పోసి, ఇద్దరికీ చెరో గ్లాసు ఇచ్చింది. సుప్రభాదేవీ, ఇంటావిడా కూల్‌డ్రింక్ తీసుకుంటుంటే, రాధ సుప్రభాదేవి కదలికను ఆసక్తిగా, ఆరాధనగా గమనిస్తున్నది

"సుప్రభాదేవిగారూ! మీ రచనల్ని ఒక్కటీ విడవకుండా, చదువుతుంటాను. మీరు నా అభిమాన రచయిత్రి! ముఖ్యంగా 'తాళిబొట్టు తెంపెయ్!' అన్న మీ నవల అత్యద్భుతంగా ఉంది. అందులో నవలా ప్రారంభంలో, మీరు వ్రాసిన ఆణిముత్యాల లాంటి మాటలు, నా చెవిలో ఖంగున ఇంకా మ్రోగుతూ ఉన్నాయి! మీరు రాశారు — "మొగుడంటే ఎవడు? యాభై పాళ్ళు—ఆర్థిక


# "యువరాజు"... ఒక "గ్యారంటీ"

" 'యువరాజు'లో శివరాం మనస్తత్వ సమీక్ష" అనే అంశంపై ఏర్పరచిన వ్యాసరచనపోటీకి మొత్తం రు 5,000/- నగదు బహుమతులున్నాయి. (పూర్తి వివరాలు, పోటీ కూపన్ - "యువరాజు" పుస్తకంలో పున్నాయి.) "యువరాజు" నవల కొన్నవారందరికీ ఆ పోటీకి వ్యాసం పంపించే హక్కు వుంది.

"యువరాజు" కాపీని కొన్న ప్రతి ఒక్కరికీ సంపూర్ణ న్యాయం చేకూర్చటంకోసం — మేము ప్రధాన మిత్రులకు ఉచితంగా ఇచ్చిన కొద్ది కాపీలలో వ్యాసరచనపోటీ కూపన్‌లు కత్తిరించి, వాటిని వెనువెంటనే నిర్మూలించటం జరిగింది...

*** ఎటువంటి పరిస్థితులలోనూ, "యువరాజు" వ్యాస రచనలు మాకు చేరవలసిన తుది గడువు, బహుమతుల పంపిణితేదీలు పొడిగించటం జరగదని మనఃపూర్వకమైన పూర్తి గ్యారంటీ ఇస్తున్నాము.

* "యువరాజు" నవల (BOUND EDITION) 30-4-81 వరకు (అసలు మూల్యము రు. 40/-) ముందు రు. 10/- M.O. చేస్తే, రు. 20/- లకు VP. గా పంపిస్తాము.

VARALAKSHMI PUBLICATIONS 11-2nd St., Dr. B. N. Reddy Road, T. Nagar, MADRAS-600 017.

"యువరాజు"...A "MASTERPIECE" IN EVERY SENSE

కొత్త ప్రయోగము - నవ్యంశిక్షణము

# సెక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, ఏలూరురోడ్, విజయవాడ-2 (A.P)

ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

Phone No. : 63753

## దుర్మతి ఉగాది గేయరచన పోటీ

వివరాలకు 35 పైసల స్టాంపు పంపండి

ఉదయభారతి, 83,
సరోజినిదేవిరోడ్, తిరుపతి.

## మంచి అవకాశము

ఫోటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు గురించి సులభమైన పద్ధతిలో పూర్తి వృత్తి రహస్యమును నేర్చుకొండి. పోస్టు ద్వారా ఇంగ్లీషులోగాని, హిందీలోగాని, తమిళములో గాని నేర్పబడును. ప్రాస్పెక్టసు కొరకు వ్రాయండి.

KALAIMATHI NILAYAM
Nanjai Thalaiyur 639204
TAMILNADU

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు..
★ ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు

విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట.... విజయవాడ-2.


## మబ్బులు తొలిగాయి

రక్షణ, ఇరవైపాళ్ళు—సాంఘిక రక్షణ, ఇరవై పాళ్ళు—సాంప్రదాయం, పదిపాళ్ళు—సెక్స్! ఈనాటి విద్యావంతురాళ్లకు పురుషుడిచ్చే ఆర్థిక రక్షణ అవసరం లేదు. ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వంలో, ఒక మొగవాడి నుండి స్త్రీ, సాంఘిక రక్షణ కోరపని లేదు! ఆ పనికి పోలీసులున్నారు, చట్టాలున్నాయి. ఇక మిగతా పదిపాళ్ళ సెక్సుకోసం తాళి బొట్టు కట్టించుకోవడం, అవివేకం! బానిసత్వానికీ, సాంప్రదాయానికీ చిహ్నమైన ఆ తాళిబొట్టు తెంపెయ్!'' అక్షర లక్షలు చేసే మాటలు రాశారు. మీ రచన రక్తాన్ని పరుగులెత్తిస్తూ, విప్లవాత్మకంగా నడిచింది'' అన్నది రాధ

సుప్రభాదేవి కూల్ డ్రింక్‌ను సేవించి ఖాళీ గ్లాసును ఎదురుగా వున్న టీపాయ్‌మీద పెట్టి, క్రీగంట రాధవంక చూసి, రాధ మెడలో బంగారు త్రాడుకు వ్రేలాడుతున్న మంగళసూత్రాలనూ, నల్లపూసల దేరునూ చూసి ముఖం మొటమొట లాడించుకుంది. రాధ సుప్రభాదేవి కోపాన్ని గమనించి, కంగారుగా మంగళసూత్రాలను రవికలోకి దోపుకుని, పమిటె కప్పుకుంది.

''ఆఁ! క్షమించండి! సాహిత్యాన్ని గురించి తర్వాత చర్చించుకుందాము. ముందు మీ రొచ్చిన పనిగురించి మాట్లాడుదాం! అన్నట్టు మీరు అద్దె ఇంటికోసం వచ్చారా? చాలా సంతోషం! మా పెరట్లో భాగం ఖాళీగా వుంది. అన్ని హంగులూ ఉన్నాయి! చేరి పోండి. మీరు ఇక్కడ చేరడం నాకు చాలా సంతోషం! ఆఁ! సుబ్బమ్మగారూ! మీరూ, ఆ ఇంటిని చాలా కాలం ఖాళీగా పెట్టారు. ఆ యింటిని సుప్రభాదేవిగార్కి ఇవ్వండి!''

ఇంటావిడ సుబ్బమ్మ, కంగారుపడింది. ! సంగతి చెప్పడానికి సతమత మవుతున్నది.

''ఏంటండీ? సుబ్బమ్మగారూ! ఏంటిలా ఆలోచిస్తున్నారు? బాబాయిగారు అభ్యంతరం చెబుతారని సంశయిస్తున్నారా? మీకేం భయం లేదు! నేను బాబాయిగార్ని ఒప్పిస్తాను!'' అని రాధ ఆత్రంగా చెప్పకుని పోతున్నది.

''రాధా! ఇలారా! నీతో ఓ మాట చెప్పాలి!'' అంటూ ఇంటావిడ సుబ్బమ్మ వాకిట్లోకి దోవ తీసింది. రాధ సంశయిస్తూ సుబ్బమ్మను అనుసరించింది!

సుబ్బమ్మ రాధను దూరంగా తీసుకెళ్ళి ''రాధా! నీకేమైనా తలకాయ వుందా? పెండ్లి పెటాకులూ లేని, ఆ అమ్మాయికి పెరట్లో భాగం ఇవ్వమంటావు? రేపేమైనా అయితే...'' అని నసిగింది

''పిన్నిగారూ! ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు? ఆమెకు పెండ్లి గాకుంటే మనదేం పోతుంది? ఆమెకు ఇల్లు ఇవ్వండి!'' అని రాధ ప్రాధేయపడింది


''నీకు తెలీ మ్మా! 'తాళిబొట్టు తెంపెయ్!' అనే స్త్రీలు మనకు దగ్గరగా ఉంటం ప్రమాదం!''

రాధ గలగలా నవ్వి ''పిన్నిగారూ! మీ రూర్కోండి! నేను బాబాయ్‌గారితో మాట్లాడులాను! ఇల్లు ఆవిడగార్కి ఇవ్వాల్సిందే!'' అని అన్నది.

ఇక సుబ్బమ్మగారు మాట్లాడకపోవడంతో రాధ ఆమెను వదలి ఇంట్లో కొచ్చింది.

ఇంట్లో కొచ్చిన రాధను, ఆత్రంగా అడిగింది సుప్రభాదేవి, ''ఏమండీ! ఏమం టారు ఇంటావిడ?''

''ఆఁ! ఆమె ముఖం! పెండ్లిగాని పిల్లకు ఇల్లివ్వనంటుంది. బహుశః యాభై ఏండ్ల తన భర్త చెడిపోతాడని భయం కాబోలు!''



ఆమధ్య ''మహబూబాబాద్''లో ప్రముఖ నాటక రచయిత డాక్టర్ పి. వి. రమణకు తాలూకా రచయితల సంఘం ''సారస్వత మేఖల'' ఆధ్వర్యంలో ఘనసన్మానం జరిగింది. డాక్టర్ రమణను సన్మానిస్తున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఆర్. పుత్తంరాజు; డాక్టర్ రమణకు ''నాటక కళా హృదయ దీపిక'' బిరుదు ప్రదానం చేయబడింది.

అంటూ సన్నగా నవ్వింది రాధ, సుబ్బమ్మకు వినపడకుండా.

సుప్రభాదేవి పండ్లు పటపట కొరికింది.

"మీకేం భయంలేదు! ఆ ఇల్లు మీకు ఇచ్చినట్లే లెక్క! అన్నీ సరిచేస్తాను!" అన్నది రాధ

* * *

సుప్రభాదేవి తను ఇంటి వెనుక ఉన్న వాటాలో చేరడం, రాజశేఖరానికి చాలా ఇబ్బందులను తెచ్చి పెట్టింది.

సుప్రభాదేవి, రాధా పాలూ నీళ్ళలాగా కలిసిపోయారు

సుప్రభాదేవి స్నేహం, రాధకు పూర్వపు కాలేజీ రోజులను జ్ఞప్తికి తెచ్చాయి ఇప్పుడు రాధకు తోచకపోవడం అన్న ప్రశ్న లేదు రోజూ పదకొండు గంటల నుండి సాయంకాలం ఐదింటిదాకా సుప్రభాదేవి రచనలను ఫెయిర్‌కాపీ చేస్తుంటుంది రాధ ఐదింటి కల్లా అన్నం వండిపెట్టి, సాయంకాలం సుప్రభాదేవితో షికార్లూ, సాహిత్యసభలకు ఎటెండ్ కావడం, సినిమాలు చూడడం, రాత్రి ప్రొద్దుపోయి ఇల్లు చేరడం చేస్తున్నది రాధ.

ఒకరోజున సాయంకాలం రాధ, సుప్రభాదేవి సాహిత్యసభలూ వగైరాలు చూసుకుని మరికొంతమంది మిత్రులతో సెకండ్ షో సినిమా చూసుకుని ఇల్లు చేరారు. దగ్గరగా వేయబడిన తలుపును నెట్టుకొని, ఇంట్లోకి వెళ్ళి గడియ పెట్టి డ్రెస్ మార్చుకుని విశాలంగా వున్న బెడ్‌పైన రాజశేఖరం పక్కన పడుకుంది రాధ,

"టైం ఎంతైందో తెలుసా?" అన్న రాజశేఖరం ప్రశ్నకు ఉలిక్కిపడ్డది రాధ.

"ఏమండీ! ఇంకా నిద్ర పోలేదా? అదేంటి తలుపైనా వేసుకోకుండా పడుకున్నారు?!"

"ఆన్సర్ టు ది పాయింట్! టైం ఎంతైంది?" అన్నాడు రాజశేఖరం కటువుగా.

"సారీ! ఆలస్యం అయింది. సుప్రభాదేవి, నేను సెకండ్‌షోకు వెళ్ళాము!"

"ఆ సుప్రభాదేవికీ నీకూ పోటీయా? ఆమె అంటే అర్ధరాత్రి అపరాత్రి అనకుండా తిరుగుతుంది నీవూ ఆమెలాగే తిరుగుతావా?"

"ఏమండీ? సుప్రభాదేవి కంటే నేనేం తక్కువ?"

"అవును. ఆవిడకంటే నీవు తక్కువే! ఆవిడ స్వేచ్ఛాజీవి! నీకొక మొగుడున్నాడుగా"



ఆ మధ్య చండీఘర్‌లో అఖిల భారత గ్రామీణ వ్యాయామ విన్యాసాల పోటీలు క్రీడల పోటీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ గుంటూరుకు చెందిన చిరంజీవి పి. అంజనీదేవికి వ్యాయామ విన్యాసాలలో రజిత పతకం, త్రాటి మీద నడక పోటీలో కంచు పతకం లభించాయి. ఈ పాపకి లోగడ రాష్ట్ర గ్రామీణ క్రీడలలో కూడా అవార్డు వచ్చింది.

---

"మొగుడుంటే నాకు స్వేచ్ఛ లేదా?"

"రాధా! ఇన్ని మాటలు అనవసరం. ఇప్పటికి నెల రోజులుగా ఓపికగా చూస్తున్నాను. ఏదో ఈరోజు పోనీ - ఈరోజు పోనీ అని ఓపిక పడ్తాంటే, నీకు మరీ పట్టు పగ్గాలు లేకుండా పోయాయి. ఇంకనుంచీ నీవు ఆవిడతోబాటు బలాదూరుగా తిరగడానికి వీలులేదు."

రాధకు సుప్రభాదేవి మాటలు జ్ఞాపకం వచ్చాయి. 'రాధా! ఈ మగాళ్ళు నన్నుచూస్తే కుళ్ళుకుంటుంటారు నేను ఉద్యోగంచేసి నా కాళ్ళమీద నేను నిలబడి ఉన్నానని, రచనలు చేస్తున్నాననీ ఏడుస్తుంటారు!' అవును, సుప్రభాదేవిని చూస్తే వీరికి ఈర్ష్య!

"మీరు నన్ను శాసించడానికి నేను వప్పుకోను. సుప్రభాదేవి నా అభిమాన రచయిత్రి, నా ప్రాణ స్నేహితురాలు!"

"అయితే కావచ్చు! రోజూ నీవు ఆమెతో తిరుగుతూ, అర్ధరాత్రికి దిగుతుంటే నాకు డిస్టర్బెన్సుగా ఉంది. ఇంక ఆమెతో నీవు షికార్లు చేయడం నేను వప్పుకోను."

రాధకు విపరీతంగా కోపం వచ్చింది.

"మీరు చెప్పినట్లు వినకుంటే?..."

"ఈ ఇంట్లో నీకు స్థానం ఉండదు."

"బెదిరిస్తున్నారా ?!"

"ఎలా అర్థం చేసుకున్నా సరే"

రాధ చాలాసేపు మౌనంగా మనస్సులో మధనపడింది. రాజశేఖరంతో మాటాడాలని మనస్సు ఉధృతంగా తొందర పెడుతున్నా, ఏదో తెలియని పిరికితనం వెనక్కు లాగుతున్నది.

"రాధా! పదింటికల్లా అన్నంతిని సిటీ బస్సులలో పడిపోయి, ఆఫీసు చాకిరీచేసి, మళ్ళీ సిటీబస్సులో కొంపకు చేరే సమయానికి, నీవు షికార్లకెళితే, ఏం బావుంటుంది? ఓపిక ఉన్న రోజున మనిద్దరం వెళ్ళాము. ఇరుగూ పొరుగూగనుక ఆ సుప్రభాదేవితో మాట్లాడు. ఎప్పుడైనా సరదాగా ఆవిడతో షికారు కెళ్ళు. కానీ ఆమె స్నేహంతో నన్ను చులకనగా చూస్తే నాకు బాధగా ఉంటుంది. పైగా ఆవిడ పెర్వెర్ట్, తనకు పెండ్లికాలేదు గనుక ఈ వివాహ వ్యవస్థను నాశనం చేయాలని ఆవిడ రచనల సందేశం అటువంటి వాళకు దూరంగా ఉండటం నీలాంటి వారికి మంచిది." అని రాజీ ధోరణిలో అన్నాడు రాజశేఖరం.

"అలా చెప్పండి. ఆవిడ అంటే మీకు ఈర్ష్య."

"నాన్సెన్స్. ఆవిడంటే నాకీర్ష్యఎందుకు"

"మగవారు గనుక ఆడది రచనలు చేసి పేరు సంపాదించడం ఇష్టంలేదు గనుక ఈ పురుష ప్రపంచంలో పురుషునితో సమానంగా తలయెత్తుకొని తిరుగుతున్నది గనుక."

"రాధా! ఆవిడ స్నేహం చేశాక నీకూ పైత్యం ఎక్కువవుతున్నది ఆవిడ ఎంత గొప్పదైతే నాకేం?"

"అహ! కాదులెండి ఆవిడంటే మీకు ఈర్ష్య."

రాజశేఖరం విసుగ్గా, ఉక్రోషంగా అన్నాడు "ఆల్ రైట్! నీకు ఏవిధంగా అనిపిస్తే ఆ విధంగా అనుకో ఇక ఆవిడతో స్నేహం నీవు చేయడానికి వీలులేదు"

"ఆజ్ఞాపిస్తున్నారా ?!"

"అవును!"

"క్షమించండి. మీ ఆజ్ఞ శిరసావహించలేను."

రాజశేఖరం తీవ్రంగా అన్నాడు, "అయితే ఇక నీకు ఈ ఇంట్లో స్థానం లేదు రేపే మీ పుట్టింటికి వెళ్ళిపో"

(ముగింపు పైవారం)

# ముళ్ళు తొలిగాయి

—చివుకుల పురుషోత్తం

(గత సంచిక తరువాయి)

రాధ పుట్టింటికి చేరి రెండు నెలలు అయింది. తండ్రీ, తల్లీ, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు ఉన్నా రాధకు పుట్టింటిలో బొత్తిగా తోచడం లేదు. 'పుట్టింటిలో నీకు అసలు తోచదు' అని రాజశేఖరం అన్న మాటలు రాధకు ధ్రిరెత్తిస్తున్నాయి. ఒక వారం రోజులు రాధను పుట్టింట్లో అంతా గౌరవించారు. అనుక్షణం చుట్టూకు చుట్టూకుని తిరిగారు, అంతా. ఆ తరువాత ఇక రాధను పట్టించు కోవడం మానివేశారు. తల్లీ, తండ్రీ మళ్ళీ రాజశేఖరం దగ్గరకు వెళ్ళిపోమని కొన్నాళ్ళు సలహాలు ఇచ్చారు. రాధ మొండి పట్టు పట్టు ఉంతో ఇక ఎవ్వరూ రాధను పట్టించుకోలేదు.

రాధ పుట్టిల్లు చేరిన నెల రోజుల దాకా సుప్రభాదేవి దగ్గర నుండి వెంట వెంటనే రాధకు ఉత్తరాలు అందాయి. రాజశేఖరం గడ్డం, మీసాలు పెంచాడని, ఆఫీసుకు సక్రమంగా పోవడం లేదనీ సుప్రభాదేవి వ్రాసిన జాబులను ఆనందంగా చదువుకుంది, రాధ. ఇక రాజశేఖరం వచ్చి తనను బ్రతిమాలి ఇంటికి తీసుకొని పోవడానికి ఎన్నాళ్ళో పట్టదని ఆత్రుతగా రాజశేఖరం రాకకు ఎదురుచూసింది రాధ. రాజశేఖరంకు, తనకు కలిగిన పొరపొచ్చాలలో 'తన తప్పు' కొంత ఉన్నట్లు అనిపించింది, రాధకు. అయినా రాజశేఖరంముందు తన పొరపాట్లు ఒప్పుకుంటే ఇంక జీవితాంతం అతడికి చులకన అయిపోతుంది గనుక, తన పొరపాటు ఒప్పుకోకూడదని నిర్ణయించుకుంది. ఈ తడవ ఈ గొడవ తేలిపోతే ఇక ఇలాంటి పొరపాటు చేయనని మనస్సులో అనుకుంది రాధ.

కానీ, సుప్రభాదేవి మొదటి నెలలో చాలా సార్లు రాజశేఖరం గురించి రాధకు వ్రాసింది. నెలరోజులుగా రాధకు సుప్రభాదేవి నుండి జాబులు రావడం లేదు. జాబులు ఎందుకు రావడం లేదా! సుప్రభాదేవి ఎందుకు వ్రాయడం లేదా? అని కలవరపడి పోయింది రాధ. తనే రాజశేఖరం దగ్గరకి వెళ్ళాలి అని ఒకటి రెండుసార్లు అనిపించినా అతను రమ్మని జాబు వ్రాయంది, తను వెళ్తే, రాజశేఖరం ముందు పల్చన అయిపోతుందని ఆ భావాన్ని అణగ ద్రొక్కింది, రాధ.

ఇంతలో ఒకనాడు, రాజశేఖరం నుండి రిజిష్టర్ కవర్ ఒకటి అందింది రాధకు. అందులో రాధకు, రాజశేఖరం విడాకులు ఇవ్వబోతున్నాడని సారాంశం ఉంది. ఆ నోటీసును చూశాక రాధ, తీవ్రంగా ఆవేశపడి పోయింది. 'ఆయనకు తన నుండి విడాకులు కావాలంటే, ఇచ్చి పారేస్తాను'— అన్నది తల్లితో, తండ్రితో. వారు కొంత వరకు రాధకు సంయమనాన్ని నేర్పబోయారు గాని, రాధ తన పట్టు విడవలేదు.

కోర్టులో విడాకులయుద్ధానికి సిద్ధపడుతూ ఉద్యోగ ప్రయత్నంలో పడిపోయింది రాధ. ఆ ప్రయత్నంలో రాధ నిమగ్నురాలై ఉంటే, ఒకరోజున రాధకు, సుబ్బమ్మ దగ్గర నుండి ఒక కవర్ వచ్చింది. రాధ కవర్‌ను ఆత్రుతగా విప్పి చదివింది.

చి. ల. సౌ. రాధను దీవించి సుబ్బమ్మ రాయునది—

అమ్మా రాధా! నీవు హఠాత్తుగా, మీ పుట్టింటికి ఎందుకు వెళ్ళావో, తరువాత అర్థం అయింది. 'మొగుడ్నొదిలెయ్!' 'తాళిబొట్టును తెంచెయ్!' అని ప్రచారం చేసేదాన్ని, కొంపలో చేర్చవద్దంటే, నామాట వినకపోతివి.

నీవు వెళ్ళాక మీ యాయన నెలరోజుల పాటు గడ్డం పెంచుకుని దేవదాసు ఫోజులో తయారయ్యాడు. ఎలా కలిసిందో— సుప్రభా దేవికీ, మీ యాయనకీ—కలిసింది! సుప్రభాదేవి ఆఫీసుకు శెలవు పెట్టింది. ఇద్దరూ, చిలుకా గోరింకల్లాగా షికార్లు చేస్తున్నారు. విడాకుల కేసు తేలిపోయాక, ఉద్యోగానికి రాజీనామాచేసి, తనూ, రాజశేఖరం పెండ్లి



చేసుకుంటారని, సుప్రభాదేవి అందరికీ చెప్తున్నది.

నా సలహా ఏమంటే, నీవు తక్షణం ఇక్కడికి వచ్చి, నీ కాపురం సరిచేసుకో! అనవసరపు పట్టుదలలతో నీ నిండు జీవితాన్ని పాడు చేసుకోకు! తరువాత నీ ఇష్టం. రాజశేఖరాన్ని పోగొట్టుకుంటే, నీ జీవితమంతా దుఃఖమయం అవుతుంది ఇది శాపం కాదు అనుభవజ్ఞురాలి సలహా. పాటించడం మంచిది.

— సుబ్బమ్మ

సుబ్బమ్మ జాబు చదవగానే, రాధ ఆవేశంతో, కోపంతో చిన్నముక్కలు చేసింది. మరుక్షణం సూట్ కేస్ సర్దుకొని, బయలు దేరి, తన భర్త ఇంటికి చేరింది.

రాజశేఖరం ఇంట్లో హాలులో కుర్చీలో పేపర్ను చదువుతుండగా, ఎవరో వచ్చిన అలికిడి వినరాగా, పేపర్లో నుండి ముఖాన్ని బయటకు పెట్టి, సూట్ కేస్‌తో వచ్చిన రాధను చూసి, గుబుక్కున పేపర్ను ముఖానికి అడ్డంగా పెట్టుకున్నాడు. రాజశేఖరం చూపిన నిర్లిప్తతకు, రాధకు వళ్ళు మండింది. సూట్ కేస్ నేలకేసి రాజశేఖరం నెత్తిన వేసి కొట్టాలన్న భావం రాధ మనస్సులో చోటు చేసుకొని, బలవంతంగా, వంటింట్లో కలారా స్నానం చేసి, వంటింటి గుమ్మం దాటి, హాలులో ఉన్న సుప్రభాదేవి కనిపించడంతో రాధ సూట్ కేసు తీసుకుని పడకగదిలోకి నడిచింది.

రాధను చూసిన సుప్రభాదేవి క్షణం అయోమయంతో నిలుచున్నా, వెంటనే తేరుకుని, 'ఓ రాధా!

## మబ్బులు తొలిగాయి

నీవా ?'' అంటూ గ్యాస్ పొయ్యిమీద అన్నాన్ని దించి, గ్యాస్ ఆఫ్ చేసింది.

సుప్రభాదేవిని ఎన్నోమాటలు అనాలని అనుకున్న రాధ, క్షణం మూగబోయి అఖరుకు తేరుకుని అన్నది 'ఏంటిదంతా ?' అని.

' రాజశేఖరం గార్కి, హోటల్ మెతుకులు పడడంలేదు. అందుకని, అతడికి ఇంట్లోనే, అన్నం వండి పెడుతున్నాను!'' అన్నది సుప్రభాదేవి.

''అన్నం వండి పెడుతున్నావా! ఇదా ?...'' అన్న ప్రశ్న, రాధ మనస్సులో పుట్టింది గాని, నోటివెంట రాలేదు.

మాటమాట రాక నిర్విణ్ణురాలైన రాధను చూసి, సుప్రభాదేవి, రాధ చేతిలోని సూట్ కేసును తీసి క్రిందపెట్టి, ''రా! మాట్లాడు కుందాం!'' అని, తన పోర్షన్‌లోకి తోవ తీసింది.

రాధ యాంత్రికంగా సుప్రభాదేవి వెంట వెళ్తుంటే, సుబ్బమ్మ, ఆమె భర్త చెవులు రిక్కించుకుని వింటున్నారు, తమ పోర్షన్‌లో నుండి ఇంటికి నాల్గువైపులా ఉన్న కాంపౌండ్ వాల్‌కు చెవులు అతికించి, వింటున్నారు చుట్టుప్రక్కల అమ్మలక్కలు.

''అన్నం పెట్టావటగా?'' అడిగింది రాధ.

''ఆ నో య్యే! నెలావదిహేనురోజులు అయ్యింది ఆ! నీవుమళ్లీ వస్తావనుకోలేదు!''

రాధకు గుండెల్లో అగ్నిపర్వతాలు పగులుతున్నా, ఆ వేడినంతా మాటల్లో పెట్టి సుప్రభాదేవి మీదకు ప్రయోగించాలని, ఆరాటపడుతుంటే, సరియైన మాటలు చిక్కక, నిస్సహాయంగా వణుకుతున్నది

''రాధా! కొత్త నవల రాస్తున్నాను చూశావా ?''అంటూ, ఒకబొత్తి కాగితాలను రాధ చేతికి ఇచ్చింది. రాధ మొదటి పేజీలో పెద్దక్షరాలలో ఉన్న టైటిల్‌ను చూసింది. ఆ నవల పేరు''దాంపత్యంలో తెనెటీగలు!''

''ఓ! కొత్తగకం నవల రాస్తున్నావన్న మాట ! ''మొగుడ్నొదిలెయ్! తాళిబొట్టును తెంపేయ్!'' అని రాసిన నీవే 'దాంపత్యంలోని తేనెటీగలు' అన్న నవల రాస్తున్నావా?'' ఉక్రోషంగా అడిగింది రాధ

''ఓ ! అదా నీ గొడవ చెప్పు! ఆ పాత నవలలన్నీ సామాజిక స్పృహ, దాంపత్యాన్ని గురించిన అవగాహనలేని కాలంలో రాశాను!'' అంటూ దూరంగా వున్న కొత్త పుస్తకాన్ని తెచ్చి, రాధ చేతిలో పెట్టింది సుప్రభాదేవి


''ఏంటిది ?'' బిత్తరపోతూ అడిగింది రాధ

''ఇది 'తాళిబొట్టును తెంపేయ్!' అన్న నవల ద్వితీయ ముద్రణ కాపీ! అందులో సరికొత్త ముందు మాట రాశాను. చదువు ''

రాధ పేజీలను తిప్పి, సరికొత్త ముందు మాటను ఆశ్చర్యంగా చదివింది-

''.. ఈ రచయిత్రి ఈ నవలను, ఐదేండ్ల క్రింద రాసింది. ఆ వయస్సులో రచయిత్రి కేవలం కన్నెపిల్ల మనస్సుతో ఆలోచించి వ్రాసిన నవల ఇది రచయిత్రికి ఆనాడు సెక్స్ అంటే, చాలా అశాస్త్రీయమైన, దురవగాహన ఉండేది! సెక్స్‌లో పురుషుడు స్త్రీని హింసిస్తాడన్న భయం ఉండేది! సెక్స్ అంటే రౌడీ వెధవలు, ఆడపిల్లలతో బలవంతంగా చేసే తప్పుపని అనుకునేది. భార్యాభర్తల నడుమ మట్టుకు అటువంటి వెధవపని జరుగదని దృఢంగా నమ్మేది! భార్య అంటే, అన్నం వండి పెట్టేదేనని, భర్త అంటే, సంపాదించుకుని వచ్చేవాడేనని, భావించేది. పిల్లలు కావాలనుకున్నవాళ్ళు ఆస్పత్రికి వెళ్లి పిల్లలను తెచ్చుకుంటారని అనుకునేది! ఇలాంటి అజ్ఞానాన్ని రచయిత్రి తలిదండ్రులు సామాజికులూ కలిసి రచయిత్రికి బలవంతంగా అంటగట్టి, రచయిత్రిని మానసికంగా ఎదగ కుండా చేశారు ఇలాంటి ముష్టి వ్యవస్థలో ఆ వయస్సులో రచయిత్రి భావాలు అంత కంటే గొప్పగా ఎలా ఉంటాయి ?

దానికితోడు, ఆనాడు రచయిత్రికి రెండు



పెండ్లి సంబంధాలు తప్పిపోయాయి— వరకట్నం ఇచ్చుకోనందున ఆ ఉక్రోషంతో రచయిత్రి ఈ నవలను వ్రాసింది…''

''ఎలా ఉంది? నా సరికొత్త ముందు మాట?'' ఆత్రంగా అడిగింది సుప్రభాదేవి

''తగలబడ్డట్టుంది! వెనుక బుద్ధిలేక రాశావని ఇప్పుడు సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నావా? మళ్ళీ ఇప్పుడు సిగ్గు లేకుండా రాశానని, రేపు బుద్ధి లేకుండా రాయనన్న నమ్మకం ఏమిటి? నీ నవలలు చదివి, నీవేదో స్త్రీ జనాభ్యుదయం చేస్తున్నావని, అదే నిజమనుకుని, నాలాటి వాళ్ళు కాపురాలు చెరుపుకుంటుంటే, మళ్ళీ గంగలో మునిగి 'దాంపత్యంలో తోబుట్టువులు' అన్న నవల రాస్తున్నావా? ఇన్నాళ్ళ నీ భాగోతం నెత్తిన వేసుకుని మోసిన మమ్మల్ని, చవటలని నిరూపిస్తావా?''

''ఏం చెయ్యను నన్ను? ఇప్పుడో కొత్త సామాజిక స్పృహ కలిగింది. సెక్స్ అంటే దురభిప్రాయాలు తొలగిపోయాయి! కొత్త దృష్టి ఏర్పడింది. స్త్రీ సెక్సు వాంఛలు వైవాహిక జీవితంలోనే నెరవేరాయన్న జ్ఞానం కలిగింది.''

''అమ్మో! అమ్మో! నా కొంప ముంచావటే? చెప్పు? ఎవరు నీకు సెక్సు మీద దురభిప్రాయాలు తొలగించింది? నా మొగుడేనా?''

''ఇంకా నీ మొగుడేంటి? రాజశేఖరంగారు నీకు విడాకుల నోటీసు పంపారు. నీవూ విడాకులను ఆమోదిస్తూ అప్పుడే పడేశావు. విడాకుల కేసు తేలిపోగానే, ఇద్దరం పెండ్లి చేసుకుంటాం!''

ఇక రాధకు ఆవేశం ఆగక సుప్రభాదేవి మీద విరుచుకుపడి, పెద్దగా అరుస్తూ, సుప్రభాదేవిని తిడుతూ, ఆమె జుట్టు పీకుతూ గోలచేసింది. ఆ సంకేతాన్ని అందుకున్న చుట్టుప్రక్కల అమ్మలక్కలూ, సుబ్బమ్మ, ఆమె భర్త సాంబయ్యా సుప్రభాదేవి ఇంటి ముందు గుమిగూడారు.

''అమ్మలారా! ఈ అన్యాయం చూడండి! ఇది రచయిత్రినని పేరు పెట్టుకుని, ఛండాలపు రాతలు రాసి, నా మొగుడిని నాకు కాకుండా చేస్తున్నది. దీనికింత గడ్డిపెట్టి నా కాపురం నిల్పండి!'' శోకాలు పెడుతూ, చుట్టూ చేరిన అమ్మలక్కలకు విన్నవించుకుంది రాధ.

''సామాజికులారా! ఇది వరకట్నంతో మొగుడ్ని కొనుక్కుని, వాడ్ని కాల్చుకుతిని, వాడితో కాపురం చేయక, పుట్టింటికెళ్ళిపోయింది. పాపం, రాజశేఖరం గారు పత్నీ వియోగంతో అన్నం, నీళ్ళూ లేక అలమటించి పోతుంటే, వారికి నా ప్రేమను పంచిపెట్టి, వారిని మళ్లీ మనిషిని చేశాను. ఇప్పుడు మా ప్రేమికులను విడదీయడానికి ఈ రాక్షసి ప్రయత్నిస్తున్నది. మీరు బూజుపట్టిన బూర్జువా భావాలతో ఆలోచించక, ఆధునికంగా ఆలోచించి, నాకు న్యాయం చేకూర్చండి!'' అని సభికులను వేడుకుంది సుప్రభాదేవి.

చుట్టూ చేరిన అమ్మలక్కలు, తలా ఓ మాటా అన్నారు. రాధ, సుప్రభాదేవి గొంతెత్తి తిట్టుకున్నారు. ఆఖరుకు చుట్టూ చేరిన వారిలో ఒకామె అన్నది—

''ఈ గొడవంతా ఎందుకు? పోయి ఈ చిచ్చుపెట్టినవాడ్నే నిలదీసి అడగండి!'' అన్నది.

దాంతో అందరూ, రాజశేఖరం ఉన్న గదిలోకి వచ్చారు.

సుప్రభాదేవీ, రాధలు ముందు రాగా, అమ్మలక్కలు గుంపుగా వచ్చి రాజశేఖరం ముందు నిలబడ్డారు. రాజశేఖరం ఇంకా పేపర్లోకి ముఖం దూర్చాడు.

రాధ ఆవేశంగావచ్చి రాజశేఖరం చేతిలోని పేపర్‌ను లాగి చింపి, ముక్కలుచేసి పారేస్తూ ''ఏమండీ! చెప్పండి! ఇరవై వేలు కట్నం ఇచ్చి మిమ్మలను సంతలో పసువును కొన్నట్టు కొన్నాను. అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్నాను. నన్ను కాదని ఈ దగుల్బాజీముండ వెంట పడతారా? చెప్పండి!''అని నిలదీసింది రాధ

''రాజశేఖర్! చెప్పు! ఈ రాక్షసి నిన్ను మనిషిలాగా చూడలేదు. ధనస్వామ్య వ్యవస్థలో నిన్ను ఈ రాక్షసి డబ్బు కట్నం అన్న బంధనాలతో బంధించి నాలాంటి అర్హులైన కన్యలకు చిక్కకుండా నిన్ను వివాహ వ్యవస్థ అన్న సంకెళ్ళతో బంధించింది. కానీ నీ ఆలనా పాలనా చూడకుండా పుట్టింటి కెళ్ళిపోయింది. సమయానికి నేనే తగిలి నిన్ను ప్రేమతో మనిషిని చేయకుండా ఉంటే, నీవు ఏమై పోయేవాడివి?'' అన్నది సుప్రభాదేవి.

రాజశేఖరం ఇద్దరివంకా చూశాడు ఏటూ తేల్చుకోలేని నిస్సహాయస్థితిలో పడ్డాడు.

''అమ్మలారా! మీరు న్యాయం చెప్పండి! ఈ రాధ, రాజశేఖరాన్ని భర్తగా ఏ నాడూ గుర్తించలేదు. చెప్పిందిగా! సంతలో పశువును కొన్నట్లు కొన్నదట! మరి ఆ పశువుకు, వేళకింత మేత ఉందోలేదో చూసుకుందా? అంత ఖర్చుపెట్టిన పశువును కొన్నవాళ్ళు, దాని ఆలనా పాలనా చూడకుంటే ఆ పసువు కట్లువిప్పుకొని, పక్క పొలాల్లో పడదా?'' ఆవేశంగా అన్నది సుప్రభాదేవి.

అమ్మలక్కల్లో ఒకామె రాజశేఖరాన్ని మందలిస్తూ ''ఏమయ్యా! పెద్దమనిషీ! ఏంటీగొడవ? ఏదీ తేల్చి చెప్పవేం?''అన్నది.

''ఏం తేల్చి చెప్పమంటారు? ఒకామెను అగ్నిసాక్షిగా పెండ్లి చేసుకున్నాను. ఇంకొక

## కృత్రిమ గుండె రాయ

ఇంతవరకూ కృత్రిమ గుండెను ఎవరూ తయారుచేయలేదు. ఇటీవల వరకు కేవలం ఒక ఊహగానే వుంటున్న కృత్రిమ గుండెను తయారు చేయడానికి పశ్చిమజర్మనీ డాక్టర్లు ఘనవిజయాన్ని సాధించనున్నారు. ఈ డాక్టర్ల బృందం నాయకుడు ప్రొఫెసరు ఎమిల్ ఎస్ బూచెర్స్ యిటీవల పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కృత్రిమ గుండె కోసం జరుగుతున్న పరిశోధనలను వివరించారు. ఈ ప్రయోగాలలో, యిప్పటికే యీ బృందం ఒక కృత్రిమ గుండెను తయారుచేసి కొన్ని జంతువులలో అమర్చి పరిశీలించింది. జంతువులు యీ కృత్రిమ గుండెతో రెండువందల రోజులకు పైగా జీవించడంతో డాక్టర్లలో ఆశలు చిగురు తొడిగాయి. అయితే, యీ పరిశోధనలు యింకా ప్రాథమిక దశలోనే వున్నాయి. కృత్రిమ గుండెను నిర్మించడానికి అనువైన సింథెటిక్ పదార్థం కోసం అన్వేషిస్తున్నారు. ఈ అన్వేషణ పూర్తి అయితే, కృత్రిమ గుండె దాదాపు ఒక రూపం దాల్చినట్లేనని భావిస్తున్నారు. అయితే, అప్పటి వరకు ప్లాస్టిక్‌తో చేసిన గుండెలను 'హృదయ మార్పిడి' చికిత్సలకు ముందు కొంతకాలం తాత్కాలికంగా వుపయోగిస్తారు.

దీర్ఘవ్యాధులకు ఆయుర్వేద వైద్యం

ఉబ్బసవ్యాధులకు లావైనా, దాంపత్యసౌఖ్యం పొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వరి బీజం (బుడ్డ) ఇసినోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ (గ్యాస్ట్రిక్) మూత్ర స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి


5/1 ...

## మంచి అవకాశము

ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు గురించి సులభమైన పద్ధతిలో పూర్తి వృత్తి రహస్యమును నేర్చుకోండి. పోస్టు ద్వారా ఇంగ్లీషులోగాని, హిందీలోగాని, తమిళములో గాని నేర్పబడును. ప్రాస్పెక్టసు కొరకు వ్రాయండి.

**KALAIMATHI NILAYAM**
Nanjai Thalaiyur-639204
TAMILNADU.

## సర్ప [నైట్ పిల్స్]



(మదనకామేశ్వరి గులిగా)

బ్రహ్మచర్యలోపము, ఒళ్ళు బలక్షీనత, నిద్రలేక బాధపడేవారు, చిన్నతనములో తెలియక చేసిన తప్పువల్ల, మానసికంగా బాధపడేవారు, జీవిత సుఖం లేనివారు, పిల్లలు లేనివారు, ఇంక అన్ని బలహీనతలు, మన సిద్ధ వైద్యముతో నయమవుతుంది. వెంటనే, మా సిద్ధ సంజీవి అయిన "సర్ప" వాడండి.

30 మాత్రలు 25-00. * 60 మాత్రలు 40-00.

వి.పి.పి. చార్జి రూ. .00. ఇనుండు కావలసినవారు ముందు డబ్బు పంపించి మందు పుచ్చుకోనవలయును.
30 మాత్రలకు తక్కువ పంపము.

**Karthikeya Vaidyasalai, Palni P.O. Pin 624601. Phone : 606.**

## స్త్రీలకు చక్కని అవకాశము

10th Class పాస్ నుండి Inter, Degree వరకు పాస్ లేక ఫెయిలు అయి నిరుద్యోగులుగా వున్న విద్యార్థినులకు ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖవారు నిర్వహించు ఎంబ్రాయిడరీ టైలరింగ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడుచున్నది. శిక్షణ పూర్తి అయిన వారు పాఠశాలల యందు కళాశాలల యందు టీచర్సుగా పనిచేయుటకు అవకాశము కలదు. హాస్టలు, భోజన వసతులు కల్పించబడును. అన్ని వివరములకు ఈ క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోగా రు. 3—50 ఎం.ఓ. ద్వారా పంపి అప్లికేషను మరియు ప్రాస్పెక్టసును పొందవచ్చును. ఎం.ఓ. కూపను నందు అప్లికేషను ఫర్ ఎంబ్రాయిడరీ లేదా టైలరింగ్ అని వ్రాయవలెను.

Principal,
**S. V. T. A. T. College,**
Post Box No 30, CHILAKALURIPET. 522616, Guntur (Dt)

## కొత్తరకం సైకిల్స్!

మడత మంచాలు, మడత కుర్చీలు మనకు తెలుసు. ప్రస్తుతం జపానులోని బ్రిడ్జిస్టోన్ సైకిల్ కంపెనీ వారు మడత సైకిళ్ళను తయారు చేశారు. దీనిని మడిచినపుడు దీని పొడవు 1 2 మీ, ఎత్తు 0.5 మీ. వుంటుంది. రవాణా చేయడానికి, అడ్డంగా వున్నపుడు మడిచి ప్రక్కన పెట్టటానికి వీలుగా వుంటుంది అవసరమైనపుడు విడదీసి ఉపయోగించవచ్చు మడవటానికి లేక విప్పటానికి పరికరాలేమి అవసరంలేదు.

## మబ్బులు తొలిగాయి

ఆమెను హృదయపూర్వకంగా ప్రేమించాను. వీరిద్దరూ నాకు రెండు కళ్ళతో సమానం. నాకూ ఏమీ తోచడంలేదు! ఇది మహిళా మహాయుగం! తాళిబొట్టును సమర్థిస్తారో, ప్రేమను సమర్థిస్తారో మీరే తేల్చండి. నన్నడిగితే నేనేం చెప్పను? ఇది మహిళా సమస్య! ఏదోఒకటి మీరే తేల్చండి లేదా, రాజీగా రెండూ గొప్పవే అంటే-ఏంచేస్తాను? మహిళల నిర్ణయానికి తల వంచుతాను." అన్నాడు రాజశేఖరం, తమ్ముకున్న అభిప్రాయ కత్వంతో - ప్రత్యేకంగా రాధ వంక సాభిప్రాయంగా చూస్తూ.

దాంతో మళ్ళీ గొడవలు ప్రారంభమయ్యాయి. సుప్రభాదేవి, రాధలు జుట్టు జుట్టు పట్టుకుని, తన్నుకుంటూ గుంజుకుంటూ వాకిట్లోకి వెళ్ళారు. అప్పలక్కలు రెండు పక్షాలుగా మారి తగూలాడు కుంటున్నారు.

గంటసేపు ఇలా వాకిట్లో గొడవజరిగింది.

ఆ తరువాత, చిరిగిన చీరా రవికెతో, చెదరిన తల కట్టుతో, చేతులూ ముఖమూ చీరని రక్తపు గీరలతో రాధ ఇంట్లో కొచ్చింది-రొప్పుతూ.

"రాధా! ఈ ఆధునిక యుగంలోగూడా ప్రేమ ఓడిపోయిందా? తాళిబొట్టు గెలిచిందా?" అని అడిగాడు రాజశేఖరం - నిరాశగా, వేదనగా, దీనంగా, బాధగా నిస్పృహగా.